## క్లుప్తంగా

### అయ్యప్పలకు ఉచిత అల్పాహారం


అల్పాహారం చేస్తున్న అయ్యప్పస్వాములు

**శ్రీకాకుళం కల్చరల్:** నగరంలోని బొంతావారివీధిలో ఉన్న శ్రీకృష్ణార్జున మందిరంలో మిమిక్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందిమంది అయ్యప్పలకు ఉచితంగా అల్పాహారం ఆదివారం అందించారు. ప్రతి ఆది, బుధవారాల్లో అయ్యప్పలకు ఉచితంగా అల్పాహారం అందచేస్తున్నట్లు తెలిపారు. అలాగే గురుస్వామి ఆనం అప్పలరాజు 36 సార్లు అయ్యప్ప దర్శనానికి శబరిమల వెళ్లి వచ్చినందున స్వాములు సత్కారం చేశారు.

### వాగ్దేవికి బాల కథానిలయం ప్రశంస


వాగ్దేవిని ప్రశంసిస్తున్న దృశ్యం

**శ్రీకాకుళం కల్చరల్:** చిన్నతనంలోనే గాయనిగా ప్రతిభ చాటిన సుదర్శనం సాయి వేద వాగ్దేవికి బాల కథానిలయమ అధ్యక్షుడు బి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రశంసాపత్రంతో ఆదివారం సత్కరించారు. హైదరాబాద్‌లో ఐదో తరగతి చదువుతున్న బాలిక శ్రీకాకుళంలో శనివారం జరిగిన సూత్రా ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా చక్కనైన గీతాన్ని ఆలపించి ప్రశంసలు అందుకుంది.

### 67 సార్లు రక్తదానం



రక్తదానం చేస్తున్న రమణమూర్తి

**శ్రీకాకుళం కల్చరల్:** స్టేట్ బ్యాంకు రిటైర్డు ఉద్యోగి చల్లా రమణమూర్తి తరచూ రక్తదానం చేస్తూ ఆదర్శంగా ఉంటున్నారు. ఆదివారం రెడ్‌క్రాస్‌లో 67వ సారి రక్తదానం చేశారు. ఉద్యోగం చేస్తున్న మొదట్లో రక్తదానం చేసేందుకు భయం వేసేదని, అయితే అప్పట్లో 50 ఏళ్ల వయసు ఉండే మా మానేజర్ రక్తదానం చేసేందుకు ముందుకు రావడం చూసి అదే స్ఫూర్తితో తాను ఇప్పటికీ రక్తదానం చేస్తున్నట్టు చెప్పారు. 62 ఏళ్ల వయసులో కూడా నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం అలవాటుగా మారిందన్నారు.

### ఉత్తరాంధ్ర యాదవుల్ని బీసీ-బీలో చేర్చాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా నాయకులు

**శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):** యాదవుల్ని బీసీ-డీ నుంచి బీసీ-బీ జాబితాలోకి మార్చాలని ఉత్తరాంధ్ర యాదవ సంఘ నాయకులు కోరారు. విశాఖలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సంఘ రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు గద్దిబోయిన కృష్ణయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు చిన్ని జోగారావులు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యాదవులకు ఇప్పటికే అనేక రాజకీయ పదవులు కల్పించారన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న సీఎం తమ విన్నపాన్ని పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాము, బొడ్డు అప్పన్న, వంజరాపు కసవయ్య, ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ పాల్గొన్నారు.

### ఈ వేమనకు సత్కారం

**శ్రీకాకుళం కల్చరల్:** పట్టణంలోని జెండాల వీధికి చెందిన ప్రముఖ కవి ఈవేమన (మహ్మద్ రఫీ)ని రాయగడ రచయితల సంఘం ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. సంఘం పదో వార్షికోత్సవంలో ఈవేమన ముఖ్యఅతిథిగా పాల్గొని నేటి సాహితీ విలువలు పెంచాలంటే క్షేత్రస్థాయిలో విద్యార్థులకు తెలపాలని, యువత కూడా సాహితీ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ప్రసంగించారు. కార్యక్రమంలో రచయితల సంఘం అధ్యక్షుడు టి.వి.ఎల్.ఆర్. అప్పారావు, కె.దాలినాయుడు, జి.డి.చౌదరి, కార్యదర్శి బాలకృష్ణ, శంకరరావు, రామారావు, గౌరీ, అశాలత పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. సమసమాజ స్థాపనే లక్ష్యంగా దేశంలోని అన్నివర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తూ మనకు మనంగా రూపొందించుకున్న రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ సభ ఆమోదించిన ఇదే రోజున ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగమే దేశానికి మూలస్తంభమని, రాజ్యాంగాన్ని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతిఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని కోరారు.

–సాక్షి నెట్‌వర్క్


ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డైరెక్టర్ బాలాజీ, సిబ్బంది


ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాక గ్రంథాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు


రణస్థలం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


ఎచ్చెర్ల: లావేరు గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


జి.సిగడాం: ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది


శ్రీకాకుళం న్యూకాలనీ: ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందన స్వీకరిస్తున్న శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ


శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రతిజ్ఞ చేస్తున్న వయోజన విద్యాశాఖ అధికారులు వెంకటరమణ, వైకుంఠరావు, బాలచందర్ తదితరులు


శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్ర, శంకరనారాయణ, కృష్ణారావు తదితరులు


గార: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్ తదితరులు


అరసవల్లి: సిబ్బందిచే ప్రమాణం చేయిస్తున్న జిల్లా దేవదాయశాఖాధికారి వి.హరిసూర్యప్రకాష్


శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా బార్‌అసోసియేషన్ భవనంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు


శ్రీకాకుళం క్రైమ్: జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు ఎస్పీలు విజయనాగమణికంఠ, జె.తిప్పేస్వామి, టి.పి.విఠలేశ్వరరావు


శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న డీఆర్వో ఎం.గణపతిరావు


శ్రీకాకుళం రూరల్: నైరా గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న స్థానిక సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్ తదితరులు


శ్రీకాకుళం రూరల్: పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళంలోని అంబేడ్కర్ కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ, దళిత సంఘ నాయకులు


శ్రీకాకుళం పాతబస్టాండ్: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డ్వామా పీడీ చిట్టిరాజు

# బస్సు యాత్ర విజయవంతం చేయాలి

**ఎచ్చెర్ల క్యాంపస్:** ఎచ్చెర్ల నియోజకవర్గంలో సోమవారం నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంత్రులు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. చిలకపాలెం-పొందూరు రోడ్డులో మధ్యాహ్నం మూడు గంటలకు బహిరంగ సభ నిర్వహించనున్నామన్నారు. బస్సు యాత్ర ఏర్పాట్లపై పోలీస్ అధికారులు, స్థానిక నాయకులతో ఆదివారం చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, మురళీధర్‌బాబా, డొంక వెంకటరమణ, చిలక సాన్యసప్పడు, వెంకునాయుడు, బోర గోవిందరెడ్డి పాల్గొన్నారు.

**జి.సిగడాం:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగలంటే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంను చేయాలని మండల జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ శ్రీరామ్మూర్తి, డకర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని దవళపేట, ఆనందపురం గ్రామ సచివాలయాల్లో ఆదివారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సామాజిక సాధికారక బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు చిత్తిరి మోహన్, వడిశ మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎచ్చెర్ల:** నియోజకవర్గంలో సోమవారం నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని లావేరు మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ కోరారు. అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.


ఎచ్చెర్ల క్యాంపస్: అధికారులు, నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


జి.సిగడాం: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

# మానవతా సేవలు మరింత విస్తృతం

**శ్రీకాకుళం కల్చరల్, శ్రీకాకుళం అర్బన్:** ప్రముఖ సేవా సంస్థ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను మరింత విస్తృతం చేయాలని ప్రతినిధులు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా పరిషత్ కూడలి సమీపంలోని మానవతా కార్యాలయంలో సమావేశమయ్యారు. సంస్థ కన్వీనర్ ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి మాట్లాడుతూ.. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రరెడ్డి ఈ నెల 30వ తేదీన నగరానికి వస్తున్నట్లు చెప్పారు. ఆ సందర్భంగా తమ సంస్థకు రెండు ఫ్రీజర్లు, ఒక శాంతి రథం ఉచితంగా అందచేస్తారన్నారు. తమ సంస్థ తరఫున రక్తదానాలు, ఆరోగ్యం, విద్య, పర్యావరణం, మహిళా సాధికారత రంగాల్లో సేవలు అందిస్తామని చెప్పారు. సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ పొన్నాడ రవికుమార్, ట్రెజరర్ బి.వేణుగోపాల్‌రెడ్డి, సభ్యులు బరాటం లక్ష్మణరావు, టి.రామ్‌గోపాల్, డి.పార్వతీశం, టి.అప్పలనాయుడు, ప్రవీణ్ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు

# అర్హులందరికీ ఓటు హక్కు తప్పనిసరి

**రణస్థలం:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, ఎస్‌డీసీ బి.పద్మావతి అన్నారు. మండలంలోని కోష్ట పంచాయతీలోని పోలింగ్ కేంద్రాలు 182, 183లలో ప్రత్యేక ఓటర్ల నమోదు శిబిరాన్ని ఆదివారం సందర్శించారు. ఓటర్ దరఖాస్తులు, డబల్ ఎంట్రీలు, మరణించిన ఓటర్ల వివరాలపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించారు. ఓటర్ల జాబితాను సిద్ధం చేసేటప్పుడు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోతే ఓట్లను తొలగించవద్దని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు పొందేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి డోర్ నంబర్ సున్నా లేకుండా సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్, బీఎల్‌ఓలు అమ్మోజి బమ్మిడి, రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.


కోష్టలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎస్‌డీసీ పద్మావతి

# కార్తీక పౌర్ణమి శోభ

కార్తీక పౌర్ణమిని ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. నదులు, చెరువుల్లో మహిళలు అరటి డొప్పుల్లో దీపాలను విడిచిపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. జ్వాలాతోరణ పూజలు చేశారు.


శ్రీకాకుళం కల్చరల్: నాగావళి నదిలో దీపాలు వదులుతున్న మహిళలు


శ్రీకాకుళం కల్చరల్: ప్రత్యేక అలంకరణలో ఉమారుద్రకోటేశ్వరస్వామి


శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలోని ఉమాజఠలేశ్వర స్వామి దేవాలయంలో జ్వాలాతోరణం వెలిగిస్తున్న భక్తులు


శ్రీకాకుళం కల్చరల్: బలగలోని బాలత్రిపుర కాలభైరవ ఆలయంలో పూజలు


శ్రీకాకుళం కల్చరల్: శ్రీచక్రసిరిజ్యోతి పూజలు చేస్తున్న మహిళలు


శ్రీకాకుళం రూరల్: సింగుపురంలోని సింహపురి సాయి మందిరంలో పూజలు చేస్తున్న అర్చకులు

### ● బీచ్‌లో సండే సందడి


మొగదాలపాడు తీరంలో పర్యాటకులు

**గార:** కార్తీక ఆదివారం సందర్భంగా మొగదాలపాడు, శ్రీకూర్మం- మత్స్యలేశం బీచ్‌లో అధిక సంఖ్యలో పర్యాటకులు సందడి చేశారు. సాయంత్రం వేళలో బీచ్‌లో స్నానాలు ఆచరించారు. గార సీఐ ఎన్.కామేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ నిర్వహించారు. మెరైన్ సీఐ గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

**సంతబొమ్మాళి:** లక్కివలస గ్రామానికి చెందిన బొంగు సోమేష్ హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో అతనికి మన మైత్రీ ఫౌండేషన్ అండగా నిలిచింది. వైజాగ్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సోమేష్‌ను ఆదివారం పరామర్శించిలో ఎనిమిదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. సభ్యులు గిన్ని అప్పలరాజు, వైశ్యరాజు సీతారాం, బుడ్డెపు ఢిల్లేశ్వరరావు ఉన్నారు.